పత్రికాప్రకటనః కాకినాడ, 11 జూలై, 2018

## జి.జి.హెచ్‌లో ట్రామాకేర్ సేవలు మెరుగుపరచాలి

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలిః జిల్లా కలెక్టర్ కార్తీకేయ మిశ్రా

కాకినాడ ప్రభుత్వఆసుపత్రిలో అత్యవసరసమయంలో అందించే ట్రామాకేర్ సేవలు మెరుగుపరచాలని జిల్లాకలెక్టర్ కార్తికేయమిశ్రా సూచించారు. బుధవారంనాడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధికమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి ఉభయగోదావరిజిల్లాలు మరియు ఇతరప్రాంతాలనుండి కూడా వచ్చే రోగులతాకిడి ఎక్కువగ ఉంటుందని ఈ ఆసుపత్రిలో ట్రామాకేర్ సెంటర్‌లో సేవలు సాయంకాల సమయంలో మరింత మెరుగుపరచవలసిన అవసరం ఉంటుందని అన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల అధిపతులు సమన్వయంతో పనిచేసి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించివారి అభిమానాన్ని పొందాలని అన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో వైద్యసేవలు మెరుగుపరచడంపై తమ సలహాలను సూచనలు కూడా ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ఆధునాతన వైద్యసదుపాయాలు గల కాకినాడ ప్రభుత్వఆసుపత్రిలో రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించే అవకాశాలు వున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటుచేయాలని పర్యవేక్షకులు చేసిన సూచనపై కలెక్టర్ స్పందిస్తూ రిస్పెషన్ సెంటర్ ఏర్పాటుచేసి ఆసుపత్రికి వచ్చేవైద్యులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రంగరాయవైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహాలక్ష్మి మాట్లాడుతూ ఆసుపత్రికి

అనుబంధంగా పిడియాట్రిక్ విభాగంలో నియోనెటాలజీ యూనిట్ ఏర్పాటుచేయాలని కోరారు. అదేవిధంగా వివిధ విభాగాల సమన్వయంతో పరిశోధనయూనిట్ ఏర్పాటుచేయాలని దీనిద్వారా ప్రజల ఆరోగ్యపరిస్థితులను తెలుసుకోవడం వీలుఅవుతుందని అన్నారు. ఈ విభాగాన్ని సి.యస్.ఆర్ నిధులనుండి ఏర్పాటుచేయాలని కలెక్టర్ ను కోరారు. దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో వివిధ విభాగాలలో ఉన్నఖాళీలను భర్తీచేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ యం.రాఘవేంద్రరావు కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో కార్డియాలజీ విభాగంలో మానిటర్లు,గైనకాలజీ విభాగంలో రూ 15లక్షలతో అల్ట్రాసౌండ్ మిషన్, ఆసుపత్రిలో కార్డియాలజిస్టు మరియు నెఫ్రాలజిస్టు అవుట్‌సోర్సింగ్ ద్వారా నియమించడానికి అనుమతించారు. అదేవిధంగా సి.యస్.ఆర్ నిధుల నుండి 4 అంబులెన్స్‌లు కొనుగోలుకు సమావేశం తీర్మానించింది.

ఆసుపత్రిలో 300 యల్.ఇ.డి. ట్యూబ్ లైట్స్ ఏర్పాటుకు కూడా సమావేశంలో అమోదించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )